నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

చెత్తకుప్పలో పసికందు లభ్యం...

నవతెలంగాణ - కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో అప్పుడే పుట్టిన శిశువు చెత్తకుప్పలో పడేసి మానవీయ ఘటన శనివారం చోటుచేసుకున్నది. తాళ్లపల్లి గ్రామంలో ఓ చెత్తకుపోలో శిశువు కేకలు విన్న స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా పసికందు ఏడుస్తూ కనిపించింది. వెంటనే శిశువును రక్షించి గ్రామపంచాయతీ సెక్రటరీకి అప్పగించారు వారు పోలీసుల సహాయంతో నాగర్‌కర్నూల్ జర్నల్ ఆస్పత్రికి పం పించారు. జొన్నల ఆస్పత్రిలో చికిత్స అందించారు అనంతరం అది .కారులకు అప్పచెప్పారు. ఆ తల్లికి ఏ కష్టం వచ్చిందో ఏమో కానీ పుట్టిన వెంటనే మగ శిశువును చెత్తకుప్పలో పడేయడంతో కాళ్లకు చేతులకు గాయాలయ్యాయి. ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

బస్సులో నిండా మహిళలే

- బస్టాండులో జనమే జనం

నవతెలంగాణ- బాలానగర్



సంక్రాంతి పండుగ కోసం హైదరాబాదు నుంచి పల్లెల్లోకి వస్తున్న మహిళలు జనం బస్సులలో నూటికి 70 శాతం మహిళలు ఉంటే పురుషులు మాత్రం 30శాతం ప్రయాణిస్తున్నారు. ఎక్కువమంది కార్లు. ద్విచక్ర వాహనాలతో తిరుగుప్రయాణమైస్తున్నారు పనుల కోసం పట్నం వెళ్లిన జనం మహబూబ్నగర్ జిల్లా వనపర్తి, గద్వాల, నారాయణపేట,కొల్లాపూర్. నాగర్ కర్నూల్ నుండి అత్యధికంగా హైదరాబాదులోనే ఉంటారు. పండగ రావడంతో తమ తల్లిదండ్రులను కలవడం సంతోషం చేసుకోవడానికి గ్రామాలకు వస్తున్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచితం కావడంతో భార్య పిల్లలను బస్సుల్లో ఎక్కించి తాను బైకు పైన గమ్యాలకు చేరుకుంటున్నారు జనమే జనం.

గ్రామీణ క్రీడలతోనే యువకులలో ఐక్యత : ఎంపీపీ



నవ తెలంగాణ - మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు నిర్వహించడం ద్వారా యువకులలో ఐక్యతతో పాటు చైతన్యం పెరుగుతుందని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. శనివారం మండలంలోని వాడియాల్ గ్రామంలో సర్పంచ్ మంగమ్మ తో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల నుండి వాడేల యువకులు క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. క్రీడలు ద్వారా యువకులకు మానసిక ఉల్లాసం శారీరకంగా దృఢత్వంతో పాటు స్నేహ సంబంధాలు బలపడతవి అని అన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఓటమి భవిష్య త్తులో గెలుపుకు నాంది పలుకుతుందని అన్నారు. నాయకులు యాదయ్య, పాండురంగారావు, బిర్లా మల్లయ్య, సుకుమార్, వెంకటయ్య, చంద్రయ్య గౌడ్, శంకర్, ప్రమోద్ కుమార్,నాగమల్లేష్, మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని నిర్ణయాలను స్వాగతిస్తున్న ప్రజలు

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 రోజులలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి 30 రోజుల పాలనకు మంచి మార్కులు ప్రజలు వేశారని తెలిపారు. అధికారం కోల్పోయిన నాయకులు అనవసర రాధాంతాలు చేస్తూ గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల లో ఇప్పటికే రెండు అమలు చేశామని 100 రోజులలో మిగతావి అమలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి ప్రజలు ఏమి కోరుతున్నారో తెలుసుకునేందుకు గత నెల 22వ తేదీ నుండి ఈ నెల 6 వరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తులలో విశేష స్పందన వచ్చిందన్నారు. దరఖాస్తులను కంప్యూటర్ కర్ణ చేసిన అనంతరం సమగ్ర విచారణ జరిపించి పార్టీలకతీతంగా అధికారులు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. గత బి.ఆర్.ఎస్ పాలనలో వాళ్ల పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రభుత్వం నుండి లబ్ధి పొందారని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం మేరకు ప్రజల అభిప్రాయం మేరకే జిల్లాల తగ్గించడం పెంచడం జరుగుతుందని వారు తెలిపారు. కేటీఆర్ మాటల్లో కారు షెడ్డు కు పోలేదని పదేళ్ల పాలనలో దోపిడీ లో దోసుకున్న డబ్బులు రిపేరు కోసం వాడుకుంటున్నారని వారు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రంలో విజన్ ఉన్న ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి యామిని అమలు చేస్తుందని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రారంభించిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇప్పటికీ జనాలకు టెండర్ పిలువ లేదని వారు తెలిపారు. రిజర్వాయర్లు నీళ్ల నింపితే పంట పొలాలకు ఎలా పోతాయని వారు ప్రశ్నించారు. రిజర్వాయర్ల పేరుతో అప్పటి పాలకులు చెరువులలోని మట్టిని తీసుకుపోయి కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించుకున్నారని ఆరోపించారు. భారత్ జోడో న్యాయ యాత్ర రెండో దశ నేటి నుండి ప్రారంభమవుతుందని వారు తెలిపారు. వచ్చే పార్లమెంటులో ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, మల్లు నరసింహారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుల మత రాజకీయాలు చేయడం కాంగ్రెస్ అలవాటు.

- పార్టీ అధిష్టానం నిన్న ఎమ్మెల్యే నడుచుకుంటా
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ మంత్రి డీకే అరుణ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



అయోధ్యలో రామ మందిరం నిర్మాణ దశలో ఉన్నది 20 జనవరి 22వ తారీకు నక్షత్రం మంచి రోజు కావడం బాల రాముని ప్రతిష్ఠకు పండితులు ముహూ ర్తాన్ని మేరకే రామ మందిర ప్రారం భోత్సవం ఉందని దీని కాంగ్రెస్ పార్టీ కులమత రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తుందని వారు అన్నారు. శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పార్టీ బాలికల జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేసింది.పోటీ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి పద్మజా రెడ్డి ,జై శ్రీ ,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీ రెడ్డి, నిరంజనమ్మ ,రామేశ్వరి, క్రిస్టియన్ నాయక్ ,కృష్ణ వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండురంగారెడ్డి, పచ్చిగట్ల అంజయ్య ,కొండయ్య ,పోతుల రాజేందర్ రెడ్డి ,కిరణ్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

భూత్పూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిఐటియు నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగినాయి. శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి ,సిఐటియు భూత్పూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అమిస్తాపూర్ గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి కౌన్సిలర్ లింగగళ్ళ రామకృష్ణ చేత బహుమతి ప్రధానం చేశారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షులు జి. నారాయణ అమిస్తాపూర్ హమాలీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటయ్య యాదయ్య, కోశాధికారి యాదయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.



భోగ భాగ్యాల పండగ సంక్రాంతి

- ఇళ్లలో ఆవుపెడతో గొబ్బిళ్లు
- ఇంటింటా పిండి వంటలు..
- హరిదాసు కీర్తనలు

నవతెలంగాణ - తిమ్మాజీపేట /సర్వ

భోగి,సంక్రాంతి,కనుమ పండుగలతో తెలుగు లోగిళ్ల సందడిగా మారాయి.మూడు రోజుల వేడుకలతో గ్రామీణ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి.ఇంటింటా పిండి వంటలు,వాకిళ్లలో ముత్యాల ముగ్గులు,కొత్త అల్లుళ్ల రాకతో పల్లెలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి.ఇంటి ముంగిట గొబ్బెమ్మలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాలు....ఇలా వివిధ రకాల కార్యక్రమాలతో సందడిగా మారాయి.ఆడపడుచులు ఇండ్ల వాకిళ్లలో ము త్యాల ముగ్గులు వేసి తీరొక్క రంగులతో నింపి చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. కాగా,మొదటి రోజు భోగి,రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ పండుగను జరుపుకోవడానికి జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు.

ఇంటింటా పిండి వంటలు...........

పండుగకు వారం రోజుల ముందు నుంచి పిండి వంటలు తయారు చేస్తారు.ఈ పండుగకు సకినాలు స్పెషల్.బియ్యం,పిండి,వాము,ఉప్పుతో కలిపి సకినాలు తయారు చేస్తారు.గారెలు,పూసబిల్లలు,అరిసెలు ఇలా పిండితో అనేక వంటకాల ను ఇంటింటా చేస్తారు. మాంసాహార ప్రియులు సజ్జలు, నువ్వులతో చేసిన రొట్టెలను ఎంతో ఇష్టం గా దేశీ చికెన్‌తో కలిపి తింటారు.కొత్త అల్లుళ్లు, బంధుమిత్రుల కలయికతో సరదాగా గడుపుతారు.

దూ.....దూ.....బసవన్న...

తెల్లవారక ముందే గంగిరెద్దుల వారు డూ..బసవన్న అంటూ ఇంటి ముంగిట్లో ఉంటారు.సన్నాయి పాటలతో గంగిరెద్దుల నృత్యాలతో ఇల్లిల్లూ తిరుగుతూ భిక్షం తీసుకుంటారు. ఇంటి యజమాని నిద్ర లేచే వరకు తన డోలు తో శబ్దం చేస్తూనే ఉంటారు.యజమాని నిద్ర లేచి దానం చేస్తే, అక్కడి నుంచి మరో ఇంటికి వెళ్తారు.

హరిదాసు కీర్తనలు..

హరిదాసుల కీర్తనలతో పల్లెలన్నీ మార్మోగుతాయి. హరిలో రంగ హరి... అంటూ హరిదాసులు గ్రామాల్లో దర్శనమిస్తారు.హరిదాసు వేషధారణ సైతం చూడముచ్చటగా ఉంటుంది.నడినెత్తిపై చెంబు, తిరుమని పట్టెలతో,కంచు,గజ్జెలు కట్టుకుని గల్లు గల్లుమని శబ్దం చేస్తూ ఇండ్ల వద్దకు వస్తారు.చిరుతలు కొడుతూ చేసే కీర్తనలు భలేగా ఉంటాయి.

ఇంటి ముంగిట గొబ్బెమ్మలు..

ఇంటి ముంగిట్లో ఆవు పేడతో తయారు చేసిన గొబ్బెమ్మలను పెడతారు.గొబ్బెమ్మలతో పాటు అందులో నవధాన్యాలు పోస్తారు.గొబ్బెమ్మకు గరక పోస,గడ్డి పువ్వు,పసుపు,కుంకుమలు పెట్టి అందంగా తయారు







చేస్తారు.పండుగ మూడు రోజులు ఇంటి ముంగిట వాకిళ్లలో,పశువు పాక వద్ద ప్రత్యేకంగా పెడతారు.

పిల్లల గాలిపటాలు..

సంక్రాంతి వచ్చిందంటే పిల్లలకు మహా సరదా.దసరా తర్వాత పిల్లలు ఎక్కువగా ఇష్టపడే పండుగ సంక్రాంతి. ఎక్కువ శాతం పిల్లలంతా తమ అమ్మమ్మ వాళ్ల ఇండ్లలోకి వెళ్లి సరదాగా గడుపుతారు.పట్టణాల్లో ఉన్న వారంతా పల్లెలకు చేరు కుంటారు. నిత్యం పుస్తకాలు, ఆన్‌లైన్ క్లాసులతో కుస్తీ పట్టి అలసిసొలసిన పసి హృదయాలు గాలి పటాలను ఎగురవేసి ఆనందిస్తారు.రంగు రంగుల గాలి పటాలను పోటాపోటీగా ఎగురవేస్తూ కేరింతలు కొడతారు.

మార్కెట్లు కళకళ...

ఉమ్మడి జిల్లాలోని మార్కెట్లు ప్రజలతో కిక్కిరిసి పోతున్నాయి.జీడి,రేగు పండ్లు, గొబ్బెమ్మలు,వివిధ రకాల రంగులు,మట్టి పాత్రలు,గరిక,బంతిపూల కొనుగోళ్లతో సందడిగా మారాయి.వివిధ రకాల గాలిపటాలు, చక్రీలు,దారాలు భారీగా విక్రయిస్తున్నారు. మహిళల వ్రతాలు,నోముల సామాగ్రి కొనుగోలు చేస్తున్నారు. ఈసారి పండుగ సమయానికే రైతుబంధు డబ్బులు వస్తుండడంతో రైతుల కుటుంబాల్లో ఆనందం నెలకొంది. దీంతో పండుగను ఘనంగా నిర్వహించు కోవడానికి సిద్ధమవుతున్నారు.

తెలుగు వారికి అత్యంత ప్రీతి పాత్రమైన పండగ సంక్రాతి. ఈ పండుగకు రైతన్న ఇంట్లో నవధాన్యాలు సిరులతో కళకళలాడుతాయి...కాని పండుగ చేసుకునేందుకు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో సగం మంది పెదలు, రైతన్నలు సంక్రాంతిని చెసుకునే పరిస్థితుల్లో లేరు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు వెరసి సంక్రాంతి పండుగకు అంతా బ్రాంతిగానే మారింది. సంక్రాంతి పండుగా బోగభాగ్యాలు అందించెది కావడంతో పండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది ఆంగ్ల సంవత్సరంలో తొలిపండగ సంక్రాంతి. మూడు రోజుల పాటు ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండగ చలికాలంలో వస్తుంది వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. అదివారం భోగిపండుగ కావడంతో పిల్లలు పెద్దలు బోగిమంటలు వేశారు.

పాడి రైతులు పండుగ పూట పస్తులేనా..?

- పాల బిల్లులు రాక ఇబ్బంది పడుతున్న పాడి రైతులు.

నవతెలంగాణ - ఊరుకొండ



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన విజయ్ డైరీలో గత 43 రోజులుగా పాల బిల్లులు రాకపోవడంతో సంక్రాంతి పండుగ పూట పస్తులు ఉండాల్సిందేనా అని మండలంలోని అన్ని గ్రామాల పాడి రైతులు వాపోతున్నారు. పాడి పైనే జీవనం కొనసాగిస్తున్న ఎంతోమంది పాడీ రైతులు వరుసగా మూడు బిల్లులు రాకపోవడంతో చేసేదేమీ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరుకొండ మండలం ఊరుకొండపేట విజయ డైరీ బీయంసి పరిధిలోని నర్సంపల్లి, గుండ్లకుంటపల్లి, ఊరుకొండ, ముచ్చర్లపల్లి, రాంరెడ్డిపల్లి,బొమ్మరాశి పల్లి, రాగూర్ తండా గ్రామాల రైతులు మరియు మాదారం బిఎంసి, బోయిన్ పల్లి బిఎంసి ల పరిధిలోని పాడి రైతులు గత 43 రోజులుగా బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నామని ఆయా గ్రామాల పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొద్దస్తమానం కష్టపడి పనిచేసి పాలు ఉదయం సాయంత్రం మిల్క్ సెంటర్లలో పోసినప్పటికీ సమయానికి బిల్లులు మంజూరు కాకపోవడంతో పాడి రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోయారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన విజయ డైరీలోనే పాల బిల్లులు సక్రమంగా రాకపోతే పాడి రైతుల జీవనం సాగేదేలా వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విజయ డైరీ జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పాడి రైతులు కోరుతున్నారు.

జాతీయ రహదారిపై అదుపు తప్పి బస్సు బోల్తా

- షాట్ సర్క్యూట్ తో బస్సులో చెలరేగిన మంటలు
- ప్రమాదంలో ఒక మహిళ మృతి, 7గురు మందికి స్వల్ప గాయాలు, కర్నూల్ ఆసుపత్రికి తరలింపు
- జిల్లా ఎస్పీ రితిరాజ్



ఇటిక్యాల :మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి తెల్లవారు ఝామున సుమారు 02:30 గంటల సమయంలో బీచుపల్లి దగ్గర జాతీయ రహదారి -44 పై ప్రవేట్ ట్రావెల్ బస్ అదుపు తప్పి బోల్తా పడగ షాట్ సర్క్యూట్ తో మంటలు అంటుకొని దగ్ధమైన ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా 7గురు కి స్వల్ప గాయలు అయ్యాయని డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదంలో జరిగినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి రితిరాజ్ తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.పూర్తి వివరాల్లోకెళ్తే శుక్ర వారం రాత్రి 11:00 గంటలకు హైదరాబాద్ నుంచి 37 (32 మంది ఆన్‌లైన్లో బుకింగ్ , 5 గురు ఆరాంఘర్ చౌరస్తా దగ్గర ఎక్కారు) మంది ప్రయా ణికులతో చిత్తూరుకు ఇద్దరు డ్రైవర్లతో బయలు దేరింది. హైదరాబాద్ నుండి జడ్చర్ల మునవర్ ధాబా వరకు ఒక డ్రైవర్ ఉన్నాడు. తరువాత మధ్యరాత్రి సమయంలో రెండో డ్రైవర్ కి ఇవ్వడం జరిగింది. అయితే రెండవ డ్రైవర్ బీచుపల్లి దాటిన తర్వాత పదవ బెటాలియన్ సమీపంలో ఈ రోజు తేదీ 13.న తెల్లవారుజామున బస్సు అదుపుతప్పి రోడ్డు ఎడమ వైపుకు పడిపోయింది. వెంటేనే సమాచారం అందుకున్న ఇటిక్యాల పోలీస్ స్టేషన్ బ్లూ కోట్స్ సిబ్బంది ప్రవీణ్, వరద రాజు మరియు హైవే సిబ్బంది సంఘటన స్థలం కు వెంటనే చేరుకొని, వారు ఇటిక్యాల పి. అశోక్ బాబు కు ఆలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజు కు పి. వెంకటేశ్వర్లు, డిఎస్పి గద్వాల్ కు సమాచారం అందించగా వెంటనే వారు కూడ అక్కడికి చేరుకొని బస్సు లో ఉన్న ప్రయాణికులను (36 మందిని) సురక్షితంగా బయటకు తీయడం జరిగింది.



బస్సు ప్రమాద స్థలాన్ని గద్వాల ఎమ్మెల్యే పరిశీలన

జోగులాంబ గద్వాల : శనివారం తెల్లవారుజామున ఎర్రవల్లి చౌరస్తా లో జరిగిన సంఘటన బస్సు ప్రమాదంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్థలాన్ని ను పరిశీలించడం జరిగింది. బస్సు ప్రమాదంలో మృతి చెందిన ఆమెకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య అందించాలని అధికారులకు సూచి ంచారు. తెల్లవారుజామునని బస్సు ప్రమాదం జరగడం చాలా బాధాకరమైన విషయం అదేవిధంగా ప్రవేట్ సంస్థ వాహనాల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం తరపున బాధితుల కుటుంబాలకు ఆదుకోవాలని కోరారు.



ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం

ఎమ్మెల్యే వెంటనే ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, గట్టు మండలం పార్టీ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గద్దం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు విక్రమ్ సింహారెడ్డి,బజారి గోపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

- ప్రజా సంఘాల నాయకులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించాలని గ్రామాలలో నిర్మించిన క్రీడా ప్రాంగణాలు పేరుకే నిర్మించారని ఏ ఒక్క గ్రామంలో క్రీడలు ఆడడం లేదని .ప్రజా సంఘాల నాయకులు అన్నారు. శనివారం మహబూబ్ నగర్ మండలంలోని దివిటీ పల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర సంక్రాంతి ముగ్గుల పోటీలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్య సంఘం రాష్ట్ర నాయకులుఏ రాములు ,సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం .జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ,దీవిటి పల్లి గ్రామ సర్పంచి జరీనా బేగంలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ క్రీడాలకారుల కోసం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో ఎక్కడ క్రీడాకారులు క్రీడల కొరకు శిక్షణ పొందడం లేదన్నారు పేరుకే క్రీడా ప్రాంగణాలు నిర్మించి ప్రజా ధనాన్ని వృధా చేశారని మండిపడ్డారు ఇప్పటికైనా కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడ ప్రాంగణాల్లో క్రీడల శిక్షణ కొరకు కోచ్లను నియమించాలని అన్నారు గ్రామాల్లో ఉన్న క్రీడాకారుల సృజనాత్మకతను బయటికి తీసేందుకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులు ఇతర క్రీడాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పండగల సంద ర్భంగా ప్రభుత్వమే గ్రమల్లోపోటీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు దేశంలో క్రీడాకారులకు అనేక అవమానాలు జరుగుతున్న దేశ ప్రధాని నోరు మెదపడం లేదన్నారు రెజ్లర్లపై బిజెపి ఎంపీ లైంగిక దాడులకు .పాల్పడితే అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు దేశంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామాల్లో అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ముగ్గుల పోటీలో 30 మంది



మహిళలు .పాల్గొన్నారు ఈ పోటీల్లో మొదటి బహుమతి పొందిన .వందన కు దీవిటి పల్లి సర్పంచ్ జారినబేగం చేతిలో మీదుగా బహుమతి అందజేశారు. రెండొ బహుమతి హిందూకి మూడో బహుమతి కే లక్ష్మి దక్కించు కున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్,కేవీపీఎస్ రాష్ట్ర నాయకులుకె వి ఎస్ రాష్ట్ర నాయకులు మల్లెల మాణిక్యం రాజు ,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు భాను ప్రసాద్ ,నవతెలంగాణ మహబూబ్‌నగర్ డివిజన్ ఇన్‌చార్జి ప్రవీణ్ ,మహిళా సంఘం నాయకులు అనసూయ ,మాదా బేగం మంగమ్మ, లక్ష్మి సంధ్య ,బేగం, సుప్రజ హరిత ,బిందు, శ్రీ నర్సింలు, ఆరాధ్య ,రామచందర్ తిరుపతయ్య ,రాము ,నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : సర్పంచ్

నవ తెలంగాణ మిడ్జిల్

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, జడ్చర్ల ఎమ్మెల్యే మాతృమూర్తి రంగారెడ్డిగూడెం సర్పంచి శశికళ, మున్నూరు సర్పంచ్ జంగయ్య అన్నారు. మండలంలోని మున్ననూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కుచ్చురకంటి యాదిరెడ్డి గుండె ఆపరేషన్ కొరకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి సీఎం సహా నిధి నుండి 4 లక్షలు ఆర్థిక సహా యం మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన ఎల్ ఓ సి కాపీని ఎమ్మెల్యే మాతృమూర్తి శశికళ , మున్నూరు సర్పంచ్ జంగయ్య బాధిత యాదిరెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ,మల్లికార్జున రెడ్డి, సాయిలు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బాల్ రెడ్డి ,ఉప సర్పంచ్ భూదేవి వెంకటయ్య , సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వెంకట య్య బరిగెల , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ 2024 నూతన క్యాలెండర్‌ను స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు జబ్బార్ చేతులమీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కట్టుబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతులకు ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేర్చే విధంగా ప్రయత్నిస్తామని వారు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, కౌన్సిలర్ బ్రహ్మయ్య చారి పాల్గొన్నారు.

వార్డు సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ- ఆత్మకూరు

అమర చింత మున్సిపాలిటీ శనివారం పట్టణంలోని ఆరవ వార్డులోని పలు సమస్యలను పరిష్కరించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, పిసిసి కల్లు గీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సందర్శించి, పలు సమస్యలను పరిష్కరించాలని మునిసిపల్ కమిషనర్ కాజా, చైర్మన్ మంగమ్మ ,వైస్ చైర్మన్ జిఎస్ గోపి నీ కోరారు. ఇటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ , మాజి ఎంపిటిసి తిరుమలేష్ , నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రకాష్ ,శ్యామ్ పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలను పరామర్శ

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సందర్శించి, పరామర్శించారు. తిపుడం పల్లి గ్రామంలోని ఎంపిటిసి డి సుచిత్రమ్మ కుటుంబాన్ని సందర్శించి ,ఆమె భర్త మాజీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ డి హనుమంతరావు తీవ్ర అస్వస్థతతో ఉండడంతో వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని తెలిపారు. అనంతరం కతేపల్లి గ్రామంలో ప్రమాదంలో గాయపడిన నాయకుడిని పరామర్శించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా. తిపుడం పల్లి గ్రామ అధ్యక్షుడు హరినాథ్ ,మాజీ జెడ్పిటిసి బాలకిష్టన్న,జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, టాంకి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసం

నవతెలంగాణ - వీపనగండ్ల

క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయని వీపనగండ్ల ఎస్సై రవి ప్రకాష్ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ అన్నారు. మండల పరిధిలోని సంగినేని పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను వారు ప్రారంభం చేసి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, శరీర దారిఢ్యాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్ మౌలాలి, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య, వల్లభాపురం నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, చక్ర వెంకటేష్ గ్రామస్తులు రామ్ రెడ్డి ధనుంజయుడు మీసాల మోహన్, నరసింహారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

విజేతలకు బహుమతులందజేత

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలో భాగంగా గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో నాగరాజు టీం మొదటి బహుమతిగా 8,000 రూపాయలను, సీనియర్ జర్నలిస్టు విజయ్ అందజేశారు. రెండవ బహుమతిగా ప్రణీత్ టీంకు మాజి సర్పంచ్ సరోజ రాఘవేందర్ 6000 రూపా యలను అందజేశారు. మూడో బహుమతిగా నారాయణ చిన్న అంజ నేయులు 4000 రూపాయలను ప్రణీత టీమ్ కు అందజేశారు. నాలుగో బహుమతిగా రవి టీంకు 2000 రూపాయలను రఫీ మహేష్ అందజేశారు. ఇటి కార్యక్రమంలో క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణం రాయిగడ్డ ఒకటవ వార్డులో కీర్తిశేషులు పూజారి కృష్ణయ్య, కీర్తిశేషులు పూజారి రాజు ల స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను వారి కుటుంబ సభ్యులు పూజారి శివకుమార్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం ప్రారంభించినట్లు శివకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ఆనవాయితీగా క్రీడల నిర్వహిస్తున్నమని తెలిపారు. యువత ఆధ్వర్యంలో సంప్రదాయాలకు అనుగుణంగా ఆటలపోటీలను ఏర్పాటు చే యటం అభినందనీయమన్నారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ కు పూజారి శివకుమార్, కౌన్సిలర్ బ్రహ్మం చారి, చిర్ల చందర్, పానుగంటి రంజిత్, బోయ మురళి, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, మండ్ల దేవన్న నాయుడులు ఆర్థికంగా సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగి వేణు, వంశమౌని మోహన్, రఘు, జెటి నరేష్, విజయ్ కుమార్, రాకేష్, నాని, నాగులపల్లి రాము, మోహన్ రాజ్, నరేష్, గుంటి రవి, బాలు, మనీ, తైలం సాయి, భాస్కర్, రాయిగడ్డ యూత్ టోర్నమెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో శనివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి అమరచింత పట్టణంలోని టిపిసిసి అధికార ప్రతినిధి , రాష్ట్ర గౌడ్ సంఘం చైర్మన్ కేషం నాగరాజు గౌడ్ ఇంటిని సందర్శించారు. ఈ సంద ర్భంగా మీడియాతో మాట్లాడుతూ అమర చింత మండలంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పథకాలు అతి తొందరలోనే అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశం నాగరాజు గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్రెడ్డి ,పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మాజి ఎంపీటీసీ తిరుమలేష్, టీసీ నాయకులు విష్ణు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాల కేంద్రాలను సందర్శన

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన జిల్లా పరిపాలన అధికారి సాయినాథ్ రెడ్డి, జిల్లా వ్యాధి నిరోధక అధికారి పరిమళ అలాగే తోమాలపల్లి , శేరుపల్లి గ్రామములో జరుగు వ్యాధి నిరోధక టీకాల కేంద్రములను తనిఖీ చేసి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందే విధంగా చూడాలన్నారు.ప్రతి గర్భిణీ స్త్రీ సాధారణంగా ప్రసవాలు జరిగేటట్టు చూడాలన్నారు. ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలో జరగాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ప్రతి చిన్న పిల్లలకు వ్యాక్సిన్ వెయ్యాలని అక్కడ ఉన్న వైద్య సిబ్బందికి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి మరియు డాక్టర్ రాముడు,హెల్త్ సూపర్ వైజర్ సూర్య నారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, లక్ష్మి రెడ్డి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, లావణ్య, ఆశ కార్యకర్త చెన్నమ్మ, అంగన్వాడి కార్యకర్త విమల పాల్గొన్నారు.

కళాశాల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు డిగ్రీ కళాశాలలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కళాశాల పట్టణ శివారులో ఉండటం వలన పొలంలో ఉండటం వల్ల కాలేజీకి రోడ్డు సక్రమంగా లేనందున రోడ్డు సౌకర్యం కల్పించాలని ,కళాశాల లోకి చుట్టుపక్క నుండి కళాశాలలోకి విష పురుగులు రాకుండా ప్రహరీ గోడ నిర్మించాలని కోరగా అందుకు పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల, జిల్లా నాయకులు , తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుల ఇంటి దగ్గరికి ప్రభుత్వ పథకాలు

- వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- వనపర్తి

లబ్ధిదారులకు అందాల్సిన కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్, సి.యం. రిలీఫ్ ఫండ్ కొరకు ప్రజలు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి ఇంటివద్దకే తెచ్చి ఇవ్వడం జరుగుతుందని, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసన సభ్యులు పాల్గొని, లబ్ధిదారులకు చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల కోసం క్యాంపు కార్యాలయంలో పడిగాపులు గాయాల్సిన అవసరం లేదన్నారు. నియోజక వర్గం నుండి తనను భారీ మెజార్టీ తో గెలిపించి అసెంబ్లీ కి పంపినందున ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ నిజాయితీగా ప్రజల కొరకు పనిచేస్తానన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి భేదభావాలు చూపించనని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలల్లో ఒక గ్యారంటీ ఇప్పటికే అమలు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు.



రెండవ గ్యారంటిని జనవరి చివరి కల్ల అమలు చేసి అర్హులైన మహిళలకు నెలకు రూ. 2500 అందజేయడం జరుగుతుందన్నారు. ఇటీవల నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులను పకడ్బందీగా ఆన్లైన్ చేయడం జరుగుతుందనీ, వచ్చిన దరఖాస్తుల్లో ఎవరికి ఏ పథకం కావాలో పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదని ఒకవేళ నిజంగా అభివృద్ధి చేసి ఉంటే ఇప్పుడు జిల్లాలో దాదాపు 35 వెల దరఖాస్తులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఏదుల రిజర్వాయరుకు స్థానిక రైతులు 2500 ఎకరాల భూమిని కోల్పోయారని, కానీ వనపర్తి జిల్లాకు సాగు నీరు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉందని అన్నారు. రాబోయే 5 సంవత్సరాల్లో వనపర్తి జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని, దానికి తాను ఒక పెద్ద కొడుకు వలె పనిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చెక్కుల పంపిణీలో 132 మందికి కళ్యాణ లక్ష్మీ 29 మందికి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరి, ఎంపీడీఒ, ఎంపిపి కిచ్చారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

స్వలాభాల కోసమే అభివృద్ధి ముసుగు



నవతెలంగాణ - వనపర్తి

గత పాలకులు అభివృద్ధి ముసుగులో వారి స్వలాభంకోసం పనులు చేసారే తప్ప, నియోజకవర్గానికి ప్రజలకు ఎలాంటి ఉపయోగం కలుగలేదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు. నియోజకవర్గంలోని వనపర్తి, గోపాల్పేట, రేవల్లి మండల పరిషత్ కార్యాలయాల ఆవరణల్లో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ప్రజల నుండి లక్షకుపైగా ప్రజా పాలన దరఖాస్తులు అందడం ద్వారా గత ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమిటో తేలిపోయిందన్నారు. ఏదుల రిజర్వాయర్ నిర్మాణం లో ఉన్నది మాట్లాడితే ఉలుకు పాటు ఎందుకని ప్రశ్నించారు. మట్టి అమ్ముకుని, కమిషన్లు దండుకొని కోట్లు కూడగట్టుకున్నారే తప్ప, నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆలోచించలేదనీ విమర్శించారు. వాస్తవాలు మాట్లాడితే నాయకులకు మింగుడు పడడంలేదన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకు ప్రభుత్వ పాలన వచ్చిందనీ, లబ్ధిదారుల చెంతకే పథకాలు ఫలాలు చేరుతున్నాయన్నారు. 100 రోజుల్లో మిగిలిన 5 గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, తహసీల్దార్ యాదగిరి, సర్పంచ్ రవీందర్, మురళి, ఎంపీటీసీలు నాగరాజు, శాంతమ్మ, కురుమూర్తి, కొండన్న, శశిరేఖ, వెంకటయ్య కౌన్సిలర్లు సత్యం, విభూది నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన పలువురు వ్యక్తులు మృతి చెందడంతో బాదిక కుటుంబాలకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తన తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. వనపర్తి పట్టణంలో 6 వ వార్డు రంగంగడ్డకు చెందిన దత్తు రాములు గుండెపోటుతోమరణించారు. ఈ విషయాన్ని వార్డుకు చెందిన యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ చంద్రమౌళి, జే వెంకటేష్ లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా మరణించిన వారి కుటుంబానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయించారు. అలాగే 19వ వార్డుకు చెందిన తాయూరా బేగం ఆరోగ్యం బాగోలేక మరణించింది. వార్డుకు చెందిన జయానంద్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమాచారం ఇవ్వగా మరణించిన వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయించారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలరాజు, రఘుపతి, ఎండి పాషా, అస్లాం, పటేల్, లతీఫ్, సూరి అందరు కలిసి మృతదేహాలకు పూలమాలలు వేసి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

జూనియర్ అసిస్టెంట్ సంధ్యకు ఘన సన్మానం

నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా, నియోజకవర్గ పరిధిలోని చిమనగుంటపల్లికి చెందిన చంద్రకాంత్ కూతురు జి సంధ్య ఇటీవల జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సంపాదించారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి ఆయన శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు నిరాశ చెందకుండా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రభుత్వ ఉద్యోగం లేదా ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు సంపాదించి జీవితంలో సెటిల్ కావాలని సూచించారు. జి సంధ్య మాట్లాడుతూ తాను శ్రీ సాయి స్టడీ సర్కిల్ మహబూబ్ నగర్ లో కోచింగ్ తీసుకోవడం ద్వారా, కోచింగ్ సర్కిల్ డైరెక్టర్ చారి, అధ్యాపక బృందం వారి ప్రత్యేక శిక్షణ, శ్రద్ధ వల్ల ఉద్యోగాన్ని సంపాదించానని ఆమె తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ చారి, సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.


అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన టిఆర్ఎస్



నవతెలంగాణ పెబ్బేరు

గత టిఆర్ఎస్ ప్రభుత్వం పెబ్బేరు పురపాలక, మండలంలో అభివృద్ధికి పెద్దపీట వేసిందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. శనివారం పుర పాలక కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చైర్పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ కర్రే స్వామి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, వనం రాములు టిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో పురపాలక కేంద్రంతో పాటు మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అనేది గుర్తించాలని వారు అన్నారు. శుక్రవారం పురపాలక కౌన్సిల్ సమావేశం లో పాలకవర్గంతో పాటు ఎమ్మెల్యే మెగా రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పరివార్ పాల్గొన్నారు అని వారు గుర్తు చేశారు. కౌన్సిల్ సమావేశంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ జరగబోయే అభివృద్ధిని కూడా ఎమ్మెల్యే దృష్టికి పురపాలకవర్గం తీసుకుపోయిందని ఈ క్రమంలో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిల్ సమావేశంలోకి ప్రవేశించి సమావేశాన్ని జరగ కుండా నినాదాలు చేస్తూ అడ్డు తగలడం సమంజసం కాదన్నారు. పురపాలకవర్గంపై నినాదాలు చేయడం సరైంది కాదన్నారు. చేసిన అభివృద్ధి కళ్ళముందే కనిపిస్తుందని గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధికి టిఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేసిందన్నారు. పెబ్బేరు అభివృద్ధికి కల్పతరువు లాంటి సంత స్థలంపై కౌన్సిల్ తీర్మానం చేయాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశించారని, మొత్తం 30 ఎకరాల తొమ్మిది గుంటల స్థలాన్ని దేవాదాయ భూమి గానే ఉండాలని ప్రభుత్వ భావిస్తుందని చెప్పారని వారు గుర్తు చేశారు. గతంలో నిరంజన్ రెడ్డి సహకారంతో సంత జరిగేందుకు 16 ఎకరాల స్థలం శాశ్వతంగా ఉండేందుకు కృషి చేశారని మిగతా 14 ఎకరాల స్థలాన్ని ప్రస్తుత అధికార ప్రభుత్వం సంత జరిగేందుకే కేటాయిస్తే ఎవరికి అభ్యంతరం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపో టములు సహజమని గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పై చర్చకు కట్టుబడి ఉన్నామని వారు అన్నారు. కాంగ్రెస్ నాయకుల తీరు మార్చుకోవాలని వారు ఇతవు పలికారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఎల్లారెడ్డి నాయకులు రాజశేఖర్ ఎండి మజీద్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీ ఆఫీస్ ముందు శనివారం తెలంగాణ రైతు సంఘం నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించారు. .ఈ సందర్భంగా బి వెంకటేష్ మాట్లాడుతూ ఏర్పాటు కానుండి ఇప్పటివరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన దేశవ్యాప్తంగా అనేక రైతాంగ ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించడం జరిగింది. రానున్న కాలంలో ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన టువంటి హామీల అమలు చేయాలని నూతన ప్రభుత్వం రైతుబంధు మరియు రైతు రుణమాఫీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిపిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ భూషణం గౌడ్. మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి. మున్సిపల్ కమిషనర్ ఖాజా,బి.ఆర్.ఎస్. మండల అధ్యక్షులు టి రమేష్ , మరియు ఏఐకేఎస్ జిల్లా కోశాధికారి బి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం అజయ్, సీఐటీయూ ఆర్ఎన్ రమేష్, డివై ఎఫ్ఐ జిల్లా నాయకులు రాఘవేంద్ర, రఘు, కేవీపీఎస్ నాయకులు శ్యాంసుందర్, జన విజ్ఞాన జిల్లా నాయకులు రవి రైతు సంఘం నాయకులు మోహన్ ,శంకర్ ,విష్ణు. కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్, మహేందర్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.



యువత క్రీడలపై ఆసక్తి చూపాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కందనూలు

క్రీడల వలన దేహదారుఢ్యం, మానసిక ఉల్లాసం పెరుగుతుందని, యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన జమ్ముల సతీష్ రెడ్డి ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సార్వత్రిక డిగ్రీలో చేరుటకు స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-కందనూలు



అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ నాగర్‌కర్నూల్ లెర్నర్ సపోర్ట్ సెంటర్ (స్టడి సెంటర్)లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ అడ్మిషన్ పొందుటకు యూనివర్శిటి ప్రత్యేక అవకాశం కల్పించిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్త వర్కాల శ్రీనివాస్ తెలిపారు. కావున విద్యార్థులు ఇంటర్ లేదా ఓపెన్ ఇంటర్ లేదా ఏదైనా రెండు సంవత్సరాలు డిప్లమా కోర్సు పూర్తి చేసిన వారు లేదా ఐటిఐ ,పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేసిన వారు అంబేద్కర్ సార్వత్రిక డిగ్రీలో అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు, కావున ఇట్టి అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జనవరి 31 వరకు అడ్మిషన్ పొందాలని అదే విదంగా డిగ్రీ ద్వితియ సంవత్సరం వారు 3వ సెమిస్టర్ పరీక్షఫీజును మరియు డిగ్రీ తృతీయ సంవత్సరం వారు 5వ సెమిస్టర్ పరీక్షఫీజును ఈ నెల 17 వరకు చెల్లించి పరీక్షలకు సిద్దంకావాలని తెలిపారు, మరిన్ని వివరాలకు నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు లేదా 7382929779 నెంబర్లో సంప్రదించవచ్చుని తెలిపారు.

మాల మహానాడు కమిటీ ఎంపిక



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో శనివారం మాల మహానాడు అధ్యక్షుడు మారేడు యాదగిరి, సలహాదారు తలారి లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో మాల మహానాడు కమిటీ ఎంపిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ఇండ్ల మధుసూదన్, ఉపాధ్యక్షుడిగా ఎల కంటి మహేష్, కార్యదర్శిగా మల్లికార్జున్, జనరల్ కార్యదర్శిగా అవుట బాల పీరు, కోశాధికారిగా ఇండ్ల సుధాకర్, సలహాదారుగా పబ్బతి రంగదాస్, మారేడు నరసింహా లను ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ఉప్పునుంతల



మండల కేంద్రంలో బీసీ కాలనీకి చెందిన చాకలి మున్న భార్య లావణ్య ఆకస్మికంగా మరణించారు. అదే గ్రామానికి చెందిన ఆడెపు సాయిలు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి వారి నివాసనికి శనివారం వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో తిరుపతయ్య, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, వార్డ్ మెంబెర్ భాస్కర్, లింగమయ్య, జంగయ్య, మల్లేష్, నర్సింహా, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటి వద్దకే వైద్య సేవలు

నవతెలంగాణ-తెలకపల్లి



రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తున్నామని నాగర్‌కర్నూల్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి సి.రమేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలో రెడ్‌క్రాస్ సంచారా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వృద్ధులకు ఇంటివద్దనే సేవలందించేందుకు ఈ రెడ్‌క్రాస్ సంచార వైద్య సేవలు అందించడం జరుగుతుదని నడిగడ్డ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడ మందులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ట్రెజరర్ రాధకృష్ణ, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజ్ కుమార్, యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కృష్ణరావు, వైద్య సిబ్బంది, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత గురుకుల మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణంలో తెనుగోళ్ల విద్యావంతుల వేదిక అధ్యక్షుడు డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత గురుకుల మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు, కొల్లాపూర్ సింగిల్ విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సందు యాదగిరి, ఫిషరీస్ సొసైటీ సభ్యులు రాయిన్ పల్లి శ్రీను హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు గురుకుల మెటీరియల్ ను ఉపయోగించుకుని సీట్లు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రపు



శ్రీను ,శ్రీనయ్య ,నారాయణ, రాజేందర్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల చేతి వాటం

'గాలి వచ్చినప్పుడే తూర్పారబట్టాలే.. అన్న చందంగా రైస్ మిల్లుకు వడ్లు వచ్చినప్పుడే చేతివాటం చూపాలే అన్నట్లుగా రైస్ మిల్లర్లు వ్యవహరిస్తున్నారని చెప్పవచ్చు. పెట్టుబడులకు అప్పులు చేసి వ్యయ ప్రయాసలకు ఓర్చి ఆరుగాలం కష్టించి పండించిన పంటకు, మార్కెట్లో సరైన గిట్టుబాటు ధర ఉందో లేదో తెలియక.. కనీసం బియ్యం అయినా మిల్లు వద్ద పట్టించి అనంతరం ఇంటికి అవసరానికి సరిపడ ఉంచుకొని, మిగతాది ఇతరులకు అమ్మవచ్చు. దాంతో ఆర్థిక అవసరాలు తీర్చుకోవచ్చు. అనే ఉద్దేశంతో రైతులు కొందరు వరి ధాన్యాన్ని బియ్యంగా పట్టించి అమ్ముకునేందుకు ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలో రైతన్నలు రైసు మిల్లుల వద్ద ఎదుర్కొంటున్న సమస్యలపై నవతెలంగాణ కథనం..

- ఖాళీ సంచులు లేక రైతుల ఇక్కట్లు
- తౌడు, నూకలు సేట్లకే..
- బియ్యం తూకంలో అనుమానం



నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని కొండనాగుల సమీపాన ఉన్న రైస్ మిల్లులో రైతులకు ఖాళీ బ్యాగులు ఇవ్వకపోవడంతో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనుల సమయాలలో ఖాళీ బ్యాగులు ఇస్తామని మా రైసుమిల్లికే వరి ధాన్యాన్ని తీసుకురావాలని చెప్పి, పంట చేతికి వచ్చాక ఖాళీ సంచులు అడిగితే మీ ఇష్టం ఉంటే రండి లేదంటే లేదు అంటూ రైస్ మిల్లర్లు అంటున్నారని వాపోయారు. తమకు విధిలేని పరిస్థితులలో ఖాళీ సంచులు ఇతరుల వద్ద అడుక్కొని ధాన్యాన్ని పట్టించేందుకు రైస్ మిల్లుకు తెస్తున్నామని తెలిపారు. పక్కనే ఉన్న అచ్చంపేట పట్టణంలో రైతులకు సరఫరా చేస్తారని, కొండనాగుల మాత్రం ఖాళీ బ్యాగులు ఇవ్వరని తెలిపారు. పట్టణ ప్రాంతానికి ఇతర ప్రాంతాలకు వరి ధాన్యాన్ని తీసుకుపోయి పట్టించుకునేందుకు వీలు లేక ఇక్కడికి వస్తున్నామని రైతులు వాపోయారు. బియ్యం పట్టించగా వచ్చే తౌడు, నూకలు వంటి వాటిని సేట్లకే అప్పగిస్తామని మా ఇంటికి కొంతైనా తీసుకుపోతామని అడిగినప్పటికీ.. మాకు మిగిలేది తౌడు, నూకలే.. అని చెప్తుంటారని తెలిపారు. మా బర్లకు కుర్తి పెట్టేందుకు తౌడు అవసరం ఉందని పోతే.. తౌడు, నూకలను కూడా సేట్లు కిలో 25 నుంచి 50 రూపాయల వరకు అమ్ముకుంటారని, మాకు కూడా తక్కువకు ఇయ్యరని తెలిపారు. మిల్లు నడుస్తున్న సమయంలో బియ్యంలో తూకం వచ్చే యంత్రంలో కూడా తక్కువ వేసి ఉంటారని.. మిల్లు యంత్రంలో వడ్లు కొన్ని



ఉండగానే మరో రైతు వడ్లు తీసుకోవడంతో కొంత నష్టపోతుంటామని, ఈ సందర్భంగా ఎవరము ఏమి అడగలేకపోతామని కొంత నష్టం అయితే మాకు జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత మిల్లు



యజమానులపై అధికారులు పర్యవేక్షణ చేసినట్లయితే రైతులకు ఈపాటి నష్టం, అన్యాయం జరగదని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకొని తనిఖీలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కందనూలు

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గుడి ఏరియాలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే రంగవల్లులకు ప్రత్యేకమైన పండగని సంక్రాంతి పండగ రైతులకు పంటలన్నీ చేతికి వచ్చి ప్రజల చేతుల్లో డబ్బులు వస్తాయని ప్రజలందరూ సంతోషంగా ఈ పండగని జరుపుకుంటారని అన్నారు సాంప్రదాయకంగా ఈ పండుగ సందర్భంగా హరిదాసులు గంగిరెద్దులు ఆటలు భోగిమంటలు గాలిపటాలు ఎగురవేస్తారని పండుగ రోజు అందమైన ముగ్గులు వేసి ఆవు పేడతో గొబ్బెమ్మలు చేసి పెట్టి పసుపు కుంకుమ రేగిపళ్ళు నవధాన్యాలు గొబ్బెమ్మలపై వేసి పవిత్రంగా చూస్తారని ఇది సాంప్రదాయం మాత్రమే కాదని శాస్త్రీయంగా ప్రజల ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందని అన్నారు సంక్రాంతి నెల రోజులు మహిళలు ఇంటి ముందు తప్పకుండా అందంగా రకరకాల ముగ్గులు వేస్తారన్నారు ఈ ముగ్గులు మహిళల నైపుణ్యాన్ని తెలియజేస్తానన్నారు ముగ్గుల పోటీలు నిర్వహించడం వల్ల మహిళల్లో ఉన్న నైపుణ్యంతో పాటు పోటీ తత్వం పెరుగుతుందని ముగ్గుల పోటీలే కాదు మహిళల అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని ఆటల పోటీల్లో కులమతాలకతీతంగా ఆడతారని దీనివల్ల ఐక్యత పెరుగుతుందని అన్నారు ప్రతి పండక్కి ఒక ప్రత్యేకత ఉందని సంక్రాంతికి రంగవల్లులే ఒక ప్రత్యేకత అన్నారు ఈ కార్యక్రమంలో ఐదవ ఉపాధ్యక్షురాలు కే శ్రీ లక్ష్మి ఐదవ సహాయ కార్యదర్శి శోభ నాయకులు వసంత మల్లీశ్వరి జడ్జిలుగా యుటిఎఫ్ రాస నాయకురాలు రమాదేవి విజయ టీచర్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అశోక్ కెవిపిఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ డివైఎఫ్ఐ



నాయకులు శివరాం పాల్గొన్నారు.

మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి

నవ తెలంగాణ-కందనూలు

దేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి కార్మిక లోకానికి. పిలుపునిచ్చారు. ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన సిఐటియు జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో కార్మిక వ్యతిరేక విధానాలు అనేక రకాలుగా తీసుకొచ్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందని ఆమె అన్నారు అదేవిధంగా 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం



చేసిన చేసిందని ఆమె అన్నారు కనీస వేతనాలు అమలు చేయడంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ఘోరంగా విఫలం చెందిందని ఆమె అన్నారు. మరొకవైపు దేశవ్యాప్తంగా కార్మికులు నిరుద్యోగులు మధ్యతరగతి ప్రజలు కనీస సౌకర్యాలు లేక తీవ్ర మైన ఇబ్బందులు పడుతుంటే అసంపూర్తిగా ఉన్న రామ మందిరం నిర్మాణం పేరుతో ప్రజలను తప్పుతో పట్టిస్తుందని ఆమె అన్నారు లౌకికదేశంలో ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక వర్గానికి కొమ్ము కాసే విధంగా ప్రయత్నాలు చేయడం ప్రకటనలు చేయడం మిగతా వర్గాలను తక్కువ చేయడమేనని ఆమె అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడాలని ఆమె కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య జిల్లా కోశాధికారి అశోక్ జిల్లా సహాయ కార్యదర్శి డి ఈశ్వర్ దశరథం మల్లేష్ సుమలత పార్వతమ్మ పసియుద్దిన్ శివ రాములు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కందనూలు

మున్నూరు కాపు కులస్తులకు అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తానని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో ఆ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆ సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడుతీగల సుభాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానాన్ని కల్పిస్తుందని అన్నారు. కుల మతాలకతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. నాగర్‌కర్నూల్ ప్రాంతంలో మున్నూరు సమాజానికి ఏ అవసరం ఉన్న ప్రభుత్వం ద్వారా అందించేందుకు పథకాలు ఏవి ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మీ అందరి సహకారంతో నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో మరింత అభివృద్ధి చేసి నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్నూరు



కాపు సంగం అధ్యక్షుడు తీగల సుభాష్ ప్రధాన కార్యదర్శి పాలమూరు సతీష్ కుమార్ కోశాధికారి తీగల జగదీష్‌లతో పాటు సంఘం సభ్యులు మున్నూరు కాపు పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాయిచెడులో దొంగల హల్చల్



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల పరిధిలోని రాయిచెడు గ్రామంలో శుక్రవారం గొర్ల కాపరి యజమాని జాజాల శ్రీను భార్య జాజాల భాగ్యమ్మ తన నివాసం ఇంటి ముందు గొర్ల మందకు రక్షణగా ఇనుప జాలితో ఏర్పాటు చేసుకొని జీవనోపాధిగా కొనసాగిస్తున్నారు. లక్షలలో అప్పులు చేసి జీవనోపాధిగా 55 గొర్లు కొనుక్కొని జీవనం కొనసాగిస్తుండగా మేము నిద్రిస్తుండగా రాత్రి 11:20గంటలకు దొంగలు తలుపుకు బయట పక్కా లాక్ చేసి, బయట ఉన్న కరెంటు బల్బు తీసి, టు వీలర్ వాహనం ఆన్ కాకుండా ప్లగ్గు తీసేసి, మా నాన్న గొర్ల మంద ముందే మంచంపై పడుకొని ఉన్న ఏం మాయ చేశారో తెలియదు కానీ గొర్లమంద నుంచి 16 గొర్లు, 1 మేక ఎత్తుకెళుతుండగా నిద్రలో నుంచి మేలుకా తట్టిన భార్య భాగ్యమ్మ లేచి తలుపు తీయండి కరెంటు లేదు అని ఒక్కసారిగా భయాందోళనలకు గురై కేకలు వేస్తూ ఇంట్లో అరిచారు. అంతలోపే ఇంటి కిటికీలో నుంచి తొంగి చూసినా భాగ్యమ్మకి తెల్ల ట్రాలీ బొలెరా వాహనంలో తీసుకెళుతున్నట్లు గమనించి ఆవేదన గురై కన్నీరు మున్నీరు అయింది. వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి పూర్తి విచారణ కొనసాగిస్తామని భరోసానిచ్చారు. గ్రామానికి జరిగిన సంఘటన స్థలం కొంచెం దూరంగా ఉన్నందుకే ప్లానింగ్‌తో ఈ దోపిడీకి పాల్పడ్డారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందాలుగా ఏర్పాటు చేసుకొని సీసీ కెమెరాలు ప్రధాన చౌరస్తాలలో ఏర్పాటు చేసుకోవాలని పలు సూచనలు తెలిపారు. ఎస్సై గురుస్వామితో బాధితులు జాజాల భాగ్యమ్మ మాట్లాడుతూ.. వాటి విలువ సుమారు మూడు లక్షల రూపాయల వరకు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో బీటీ రోడ్ వెంట విద్యుత్ స్తంభాలకు లైట్లు లేకపోవడంతో చిమ్మ చీకటి వాతావరణం నెలకొంది పోలీస్ అధికారులు, పాలకులు స్పందించి మాకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక్కసారిగా గ్రామ ప్రజలు మేల్కొని రోడ్లపైకి వచ్చి అర్ధరాత్రి భయాందోళనలకు గురయ్యారు. మును ముందు ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు శాంతిభద్రతలు కాపాడాలని పోలీసు అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అప్పు చేసి తెచ్చుకున్న గొర్రెలు...



లక్షలు రూపాయలు అప్పు చేసి తెచ్చుకున్నా గొర్రెలు మొత్తం 55 ఉండే 16 గొర్లు, 1 మేక దొంగలు ఎత్తుకెళ్లారు. పోలీస్ అధికారులు సీసీ కెమెరాల్లో గుర్తించి మా గొర్లు మాకు దక్కే విధంగా చూడాలి అప్పుల పాలయనం ఇద్దరూ చిన్న పిల్లలు ఉన్నారు బతికేది ఎట్లా కన్నీరు పెడుతూ

- జాజాల భాగ్యమ్మ, గొర్ల కాపరి యజమాని, రాయిచేడ్ గ్రామం

స్త్రీ నిధి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడికి అవమానం..!

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన నాగపూర్ రాములు అనే ఉద్యోగి స్త్రీ నిధి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యుడిగా వున్నారు. ఈనెల 13న (రెండవ శనివారం సెలవు దినం) రాజేంద్రనగర్లోని టీఎస్ఐపీఏఆర్‌డీలో స్త్రీ నిధి సహకార సమాఖ్య యొక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా నుండి 7మంది సిబ్బందినీ పిలిచారనీ, అట్టి మీటింగ్ అటెండెన్స్ షీట్‌లో తన పేరు కూడా ఉన్నదనీ ఈ సమీక్ష సమావేశానికి హాజరు కాకపోతే క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటారేమోనని నేను హాజరు అయ్యాను. కానీ నేను మీటింగ్ హాల్‌లో వెళ్ళడానికి ప్రయత్నించగా నన్ను హాజరు కానివ్వకుండా అడ్డుకున్నారు, దీనికి ప్రధాన కారణం మా అసిస్టెంట్ మేనేజర్ల సమస్యలపై నేను నిలదీస్తాననే అనుమానంతో నన్ను సమీక్ష సమావేశానికి హాజరు కానీయకుండా చీఫ్ మేనేజర్ అడ్మిన్ స్థాయి అధికారిని నాకు కాపలాగా ఉంచారు, అంతేకాకుండా వివిధ జిల్లాల నుండి వచ్చిన అసిస్టెంట్ మేనేజర్లు నన్ను పలకరించడానికి వస్తే వారిని కూడా తీవ్రంగా దూషిస్తూ బెదిరిస్తూ అక్కడి నుంచి పంపిచేశారు, ఉదయం 11గంటల నుండి నన్ను హాల్ బయటనే కూర్చోబెట్టి అవమానించారని వాపోయారు. రూ.15వేలు జీతం కలిగిన అసిస్టెంట్ మేనేజర్ అయిన నేను ఆరోగ్యం బాగాలేక లీవ్ పెట్టాను అన్న కారణంగా చాలా రోజులుగా మెడికల్ బోర్డు చుట్టూ తిప్పుతున్నారు, కానీ నిబంధనల ప్రకారం డ్యూటీలో జాయిన్ చేసుకున్న తర్వాత మెడికల్ బోర్డు రిఫర్ చేస్తారు మరియు రిపోర్ట్ వచ్చిన తర్వాత ఏదైనా నిబంధనలు ఉల్లంఘించినట్లైతే వారిని విధుల నుంచి తొలగిస్తారు. కానీ ఇక్కడ మాత్రం ఉద్దేశ పూర్వకంగా తనని విధుల్లోకి తీసుకోకుండా చాలా రోజులుగా ఇబ్బంది పెడుతున్నారు, ఇదే మాదిరిగా 6 నెలలు, 1 సంవత్సరం పాటు సెలవులో వెళ్లిన, విదేశాలకు వెళ్లిన వారికి ఎలాంటి మెడికల్ బోర్డ్ కు రిఫర్ చేయకుండా వారికి మినహాయింపు నిచ్చి నాకు మాత్రమే మెడికల్ బోర్డ్ కు రిఫర్ చేయడం వెనుకాల ఆంతర్యం ఏమిటో నాకు అర్థం



కావడం లేదని మరియు తనకు కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని బయటి నుండి అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు!

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక 4
జోగులాంబ గద్వాల
ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవ తెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని తిప్రస్‌పల్లి గ్రామంలో శనివారం క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ మక్తల్ నియోజకవర్గం యువ నాయకులు కొత్తకోట కార్తీక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఆటల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, దేశస్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి జనార్దన్ రెడ్డి, మోహన్ రెడ్డి, రవికుమార్, మల్లేపల్లి అశోక్, దత్తు, సత్యనారాయణ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, రామకృష్ణ, వల్లంపల్లి నారాయణ, క్రీడాకారులు గ్రామ యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

గద్వాల సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) గద్వాల జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి అన్నారు. జాతీయ రహదారి మీద అనేక ప్రమాదాలు జరుగుతన్నాయన్నారు. గతంలో 10ఏళ్ల క్రితం వనపర్తి జిల్లా పాలెం దగ్గర జరిగిన ప్రయివేటు బస్సులో మంటలు చేలరేగిన ప్రమాదంలో 50మంది మృతి చెందారని తెలిపారు. జడ్చర్ల, బాలనగర్, అలంపూర్ వంటి ప్రాంతాలలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రైవర్ల నిర్లక్ష్యంతో పాటు జాతీయ రహదారి నిర్మాణంలో అవక తవకలు ఉన్నాయన్నారు. రోడ్డు డివైడర్ దగ్గర వేసిన కల్వర్టులు ప్రమాదానికి కారణమౌన్నాయన్నారు. ప్రమాద హెచ్చరికల బోర్డులతో పాటు జాతీయ రహదారిపై పెట్రోలింగ్ చేస్తున్న వాహనాల వేగాన్ని తగ్గించేందుకు కృషి చేస్తే అప్పుడే ప్రమాదాలు తగ్గుతాయన్నారు.



అద్వానంగా గట్టు-గొర్లఖాన్ దొడ్డి రహదారి

- పట్టించ్చుకోని అధికారులు

నవతెలంగాణ-గట్టు

మండలంలోని గట్టు గొర్లఖాన్ దొడ్డి రోడ్డు మార్గం గుంతలమయమై అద్వానంగా మారింది. ఈ రోడ్డును పట్టించుకునే నాథుడే లేడు, అడిగే నాథుడు కూడా లేడు, అపుడపుడు బీఎస్పీ నాయకులు తప్ప ఎవరు కూడా బహిరంగంగా మాట్లాడేందుకు జంకుతున్నారు. కొన్ని రోజుల క్రితం బలగేర దగ్గర బిఎస్పీ నాయకులు నిరసనగా చేశారు, నేడు మరో బీఎస్పీ నాయకుడు, గద్వాల్ నియోజకవర్గ కార్యదర్శి సునంద్ అద్వానమైనా రోడ్డు గురించి స్పందించాడు. గత ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని, ఈ పభుత్వం అయినా మండలం లోని అన్ని రోడ్డు రహదారి లు పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తొందరగా గతుకులు పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. తొందరగా పని పూర్తి చేయకతపోతే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని బీఎస్పీ పార్టీ నియజకవర్గ కార్యదర్శి సునంద్ తెలియజేశారు

కొత్తగూడెం ఎమ్మెల్యేను కలిసిన భూ నిర్వాసితులు



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని ఉన్న చిన్నోనిపల్లి భూమి రాస్ట్రాలు శుక్రవారం రాత్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ని కలిసి చిన్నోనిపల్లి రిజర్వాయర్ భూ నిర్వాసితులు వినతి పత్రం అందజేశారు ఈ రిజర్వాయర్ రద్దు చేయాలని 423 రోజులు సమ్మె చేసినప్పటికీ గత టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మీకు న్యాయం చేయలేదు కాబట్టి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మీకు న్యాయం చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారుమీరు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపడం గతంలో నేను మద్దతు ప్రకటించడం జరిగింది. అదే మాట మీద మేము వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ఈ విషయం తెలియజేస్తానని తెలియజేసి సీఎం దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

కొత్తపల్లిలో అక్షింతలు వితరణ



నవతెలంగాణ-ఊట్కూర్

అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతల వితరణ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని కొత్తపల్లిలో ఆంజనేయ స్వామి దేవాలయం నుండి గడప గడపకు శ్రీరామ జయ రామబిజయ జయ రామ అను నామస్మరణతో భజన కార్యక్రమంతో అక్షింతలు శ్రీరాముని ప్రతిమ ఫోటో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ యువకులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

మైనింగ్ పర్మిషన్ నిజమెంత ?

- ఆ పనులోనే బాల కార్మికుడు

నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం కొరటికల్ గ్రామ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా మైనింగ్ చేపడుతూ పనులు కొనసాగుతున్నాయి. భారీ శబ్దాలతో బ్లాస్టింగ్ చేసి తెల్ల రాయి వెలికి తీసి కోట్లలో సంపద సృష్టిస్తున్నారు. మైనింగ్ నియమ నిబంధనలు ఏమాత్రం పాటించకుండా కొనసాగుతున్న క్వారీలో గురువారం మైనింగ్ జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని వార్త సేకరణలో భాగంగా నవతెలంగాణ పరిశీలించింది.

మైనింగ్ క్వారీలో డ్రిల్ చేస్తున్న వ్యక్తి పక్కనే 10 సంవత్సరాల వయసుతో ఉన్న బాల కార్మికుడు గా పనుల్లో నిమగ్నమై కనిపించాడు. చేతిలో కలం వంటిపై బడి బట్టలు ఉండే వయసునా.. నెత్తిపై కార్మికునిగా టవల్ చుట్టుకొని చేతిలో పంముట్లు దుమ్ముదులి కాలుష్యాన్ని శ్వాస పీల్చుకుంటూ బాల కార్మికునికిగా పనుల్లో నిమగ్నమై ఉన్నాడు. బాల కార్మికులను ప్రభుత్వ అధికారులు గుర్తించి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు పనుల్లో ఉంటే కలిగే కష్టం నష్టాలు విద్య అభ్యాసిస్తే కలిగే ప్రయోజనాల పట్ల ప్రజలకు అర్థమయ్యే రీతిగా వివరించి బడుల్లో చేర్పించి నేటి పౌరులే రేపటి పౌరులని తెలియజెప్పేలా కృషి చేయాలని అధికారులను ప్రజా సంఘాలు కోరుకుంటున్నాయి. మైనింగ్ సంబంధించిన యజమానుల పై పూర్తి విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. బాలల పరిరక్షణ భాగంగా పూర్తి స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి తెలియచేసేలా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతున్నారు.



పార్కింగ్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న పార్కింగ్ కాంట్రాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకొని అతని కాంట్రాక్టు రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేస్తూ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వాహనాల పార్కింగ్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ప్రయా ణికుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు తెలిపారు. డబ్బులు తీసుకొని రసీదులు ఇవ్వకుండా ప్రశ్నిం చే వారిపై ఎదురుదాడులకు పాల్పడుతున్నారన్నారు. జిల్లా కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు రోజుకు వేల మంది ప్రయాణికులు వస్తుపోతూ ఉంటారని వారి నుండి వాహనాల పార్కింగ్ సందర్భంగా డబ్బులు వసూలు చేస్తున్నారని కానీ వారికి ఎటువంటి రసీదులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. నిబంధనల ప్రకారం డబ్బులు తీసుకోకుండా 6 గంటలు వాహనం నిలిపిన 12 గంటలు వాహనం నిలిపిన ఒకే రకమైనటువంటి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. రోజుకు కొన్ని వేలమంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని రసీదులు అడిగిన వారితో దురుసుగా ప్రవర్తిస్తూ మేము ఇంతే రసీదులు ఇవ్వమని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. అదే సందర్భంలో వేలాదిమంది ప్రయాణికులు వాహనాలను పార్కింగ్ స్థలంలో ఉంచగా వాటికి ఎటువంటి రక్షణ లేకుండా ఉందన్నారు. కనీసం రేకుల షెడ్లు కూడా వేయకుండా వారు డబ్బులు వసూలు చేయడం సరైనది కాదన్నారు. ప్రయాణికుల నుండి లక్షల్లో ఆదాయం పొందుతున్న కనీసం వాహనాల రక్షణకు రేకుల షెడ్లు కూడా వేయకపోవడం వల్ల వాహనాలను ఎండకు ఎండి వానకు తడిసి రిపేర్లకు గురి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కావున నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ రసీదులు ఇవ్వకుండా వేధిస్తున్న పార్కింగ్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని వాహనాలకు రక్షణగా షెడ్లు నిర్మించాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

బస్సు బోల్తా...

- సంఘటన స్థలాన్ని సందర్శింఇచన జడ్పీ చైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత

నవ తెలంగాణ - ఇటిక్యాల



మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా బెటాలియన్ ఎదురుగా శుక్రవారం అర్ధరాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి చిత్తూరు వెళ్ళుచున్న సమయంలో ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య సంఘటన స్థలాన్నికి చేరుకుని పరిశీలించి, సంఘటనకు గల కారణాలను పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గాయాల పాలైన క్షతగ్రతుల వివరాలు అడిగి వారికి నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అధికారులకు సరితమ్మ సూచించారు.

గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలి : ఎమ్మెల్యే





నవతెలంగాణ-ఉండవల్లి

ఆటల పోటీల్లో గెలుపు ఓటమిలో సమానంగా స్వీకరించాలని అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు అన్నాడు. శనివారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. క్రీడాకారులు ఆటల ద్వారా ఉల్లాసం ఉత్సాహాన్ని పొందుతారని ప్రతి ఒక్కరూ ఆటల్లో పాల్గొనే విధంగా కృషి చేయాలని వారు కోరారు. మానసిక ఉల్లాసము తో పాటు ఆరోగ్యం కూడా క్రీడల ద్వారా కలుగుతుందన గెలుపు ఓటమిలో సమానంగా హెచ్చరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రెసిడెంట్ చల్లా గిరిధర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు క్రీడాకారులు స్థానికులు పాల్గొన్నారు.

కనిపించని పోస్ట్ బాక్స్...

- పోస్ట్ ఆఫీస్ పై కనిపించని బోర్డ్
- సమయపాలన పాటించని బీపీఎం
- నెలలు గడిచిన ఉత్తరాలు అందవు గ్రామస్తులు
- ఉత్తరాలు నాకు సంబంధం లేదు - బీపీఎం



నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో ఒకప్పుడు ఎంతో గౌరవంగా గ్రామాలలో తపాల సేవలు కొనసాగిస్తూ గొప్పగా చెప్పుకొని ఉత్తరం వచ్చిందంటే ఏమి విషయమని ఆచార్యంగా ఆశాభావంగా ఎదురుచూసేవారు. ఇప్పుడున్న బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ మాస్టర్లు ఇదేం గొప్ప కాదులే అన్నట్లుగా ఉనికిని కోల్పోయి వ్యవహరిస్తున్నారు. గ్రామంలో ప్రతి ఉత్తరానికి చిరునామాగా అనే పదం ముఖ్యంగా రాయవలసిందే పోస్ట్ మాన్ చిరునామా సక్రమంగా పేర్కొంటేనే ఇంటికి చర్చేవారు. కానీ ఇక్కడున్న పోస్ట్ ఆఫీస్‌గా నిర్వహణ కొనసాగుతున్న కార్యాలయంపై ఎలాంటి బోర్డు లేవకపోవడంపై ఇది ఇల్లా కార్యాలయామా అని ఇరుగు పొరుగు వారిని అడగవలసి వస్తుంది. తపాల శాఖ సంబంధిత మండల, జిల్లా స్థాయి అధికారులు పోస్ట్ ఆఫీస్ నిర్వహణ పరిశీలించడానికి వచ్చే అధికారులకు కూడా ఇబ్బందికరంగానే ఉండే ఉంటుంది. బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ కింద అయ్యవారిపల్లి, అయ్యవారిపల్లి తండా, పీరట్వానిపల్లి, పీరట్వానిపల్లి తండా, రాయిచెడు గ్రామాలు ఈ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ కిందికి వస్తాయి. ఈ గ్రామాల ప్రజలు పోస్ట్ ఆఫీస్ నిర్లక్ష్య నిర్వహణ పట్ల సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని తపాల సేవలు పూర్తిస్థాయిలో సేవలందించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

'వారం రోజులుగా తిరుగుతున్నా'..

కష్టపడి పండించిన పత్తి సీసీఐకి అమ్మినాము పోస్ట్ ఆఫీస్ అకౌంట్లో పడ్డాయి వారం పది రోజులుగా తిరుగుతూనే ఉన్నాము పైసలు లేవు రోజు రేపు రా అంటున్నారు. కూలి వాళ్లకు పైసలు ఇవ్వాలి ఇబ్బంది అవుతుంది.

- రైతు అయ్యవారిపల్లి గ్రామస్తుడు, గజ్జె వెంకటయ్య

'మూడు నెలలు కావస్తుంది పాన్ కార్డు ఇప్పటికీ ఇంటికి రాలే'...

ప్రతి అకౌంట్‌కు పాన్ కార్డు తప్పనిసరి అని చింతకుంట్ల ఎల్లమ్మ పేరు మీద మా అమ్మకని పాన్ కార్డు అప్లై చేసిన మూడు నెలలు దాటిన ఇంకా ఇంటికి రాలేదు అధికారులు చొరవ తీసుకొని ఇంటికి వచ్చే విధంగా చూడాలి.

- చింతకంట్ల పర్వతాలు, రాయిచెడు గ్రామస్తుడు

ఆన్లైన్లో ప్రింట్ తీస్తే పీరట్వానిపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో ఉన్నట్లు ప్రింట్ పేపర్‌లో వుంది.

పూర్తి విచారణ చేస్తాం నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆధారాలు రుజువైతే చర్యలు కచ్చితంగా తీసుకుంటాం ప్రభుత్వం జీతం తీసుకున్నప్పుడు విధులు నిర్వహించవలసిందే వినియోగదారులకు ప్రజలకు జవాబు దారిగా ఉండాలి ప్రజలను ఇబ్బందులు పెడితే గవర్నమెంట్ చూస్తూ ఊరుకోదు.

- నాగర్‌కర్నూల్ జిల్లా అప్ పోస్ట్ ఆఫీసర్, నరసింహ



సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఉండవల్లి

హైదరాబాద్ నుంచి చిత్తూరుకి వెళ్తున్న ప్రైవేటు వోల్వో బస్సులో జరిగిన ప్రమాదంలో సంఘటస్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే విజయుడు సందర్శించి అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అతి వేగము డ్రైవర్ జాగ్రత్త ప్రమాద కారణమని పోలీస్ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. సంఘటనలో అతి భారీ ప్రమాదం తప్పిందని పోలీస్ శాఖ కృషి వలన అనేక మంది కాపాడగలిగారని పోలీస్ శాఖను అభినందించారు. పెట్రోలింగ్ పోలీస్ శాఖ అధికారులు గమనించడం వలన పెద్ద ప్రమాదం తప్పిందని వారన్నారు. స్వల్ప గాయాలైన ప్రయాణికులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆరోగ్య పరీక్షలు సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వత్తుగుండ్ల, కంసాన్‌పల్లి గ్రామాల శివారులో చిరుత సంచారం



నవ తెలంగాణ-నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం వత్తుగుండ్ల, కంసాన్‌పల్లి గ్రామాల మధ్య ఉన్న గట్టు ప్రాంతంలో ఓ పొలంలో శనివారం మూడు చిరుతలు రైతులకు కాన వచ్చాయి. అయితే ఇందులో ఓ పెద్ద చిరుతతో పాటు మరో చిన్న చిరుత గట్టు ప్రాంతానికి వెళ్లగా మరొక చిరుత పొలంలో నిదానంగా తిరుగుతూ కాన వచ్చింది. ప్రజలు దగ్గరికి వెళ్లిన ఆ చిరుత తమకేమీ పట్టనట్లుగా ముందుకెళ్తూ కాన వచ్చింది.దాంతో చాలా మంది యువకులు ఆ చరుత దగ్గరికి వెళ్లి సెల్ఫీ ఫోటోలు తీసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. నారాయణపేట నుంచి ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని చిరుతను బంధించే క్రమంలో చిరుత చనిపోయింది. సంఘటనా స్థలంలో దామరగిద్ద ఎస్సై శ్రీనివాసులు, ఫారెస్ట్ రేంజ్ అధికారి సంతోష్, లక్ష్మణ్ నాయక్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గొర్రెల కాపరి మృతి

- ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-ధరూరు

కర్ణాటక రాష్ట్రంలో రాయచూర్ శివారులో కెటిదొడ్డి యువకుడు కుర్వ శివ గోర్లను తోలుకపోతుండగా వాహనం డీ కొట్టి మృతి చెందాడు. చంద్రశేఖర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.

తూతూ మంత్రంగా నాసిరకం పనులు

- సీఎం గ్రామానికి వెళ్లే మార్గానికి నాసిరకం పనులు,
- డబల్ రోడ్డుకు 18 కోట్లు, 17.8 కిలో మీటర్లు పొడవు

నవతెలంగాణ - ఉప్పునుంతల



చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి శాఖ అధికారులు సదరు కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టాలని మండల ప్రజల డిమాండ్ నన్ను ఎవ్వడు ఏం చేయలేడు, నేను పనులు చేయడమే కష్టకాలం, రోడ్లు వేశాను కానీ బిల్లులు రావు, అయితే నేను ఏమి చేయాలి చెప్పు. నేను రోడ్డు పనులు చేయడం చాలా కష్టతరం అని అయితే నేనేం చేయాలి అని ప్రజలతో అ సభ్యంగా ప్రవర్తిస్తూ నాశిరకం రోడ్డు పనులు చేపడుతున్నారు. సదర్ కాంట్రాక్టర్ రోడ్డు పనులు చేస్తున్న పట్ల ప్రశ్నిస్తే వారికి వార్నింగ్ ఇస్తూ పనులూ పడుతున్నారు. సదరు కాంట్రాక్టర్కు రాజకీయ బలమే, ఆర్థిక బలమే తెలియదు కానీ ఆయనను ప్రశ్నించేవాడే కరవయ్యారు. గత ప్రభుత్వ హయాంలో ఏమి చేశాడో తెలియదు కానీ తమ ప్రభుత్వ హాయంలో నాసిరకం పనులు చేస్తే ఊరుకునే పరిస్థితి లేదు మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పష్టంగా పేర్కొన్నారు. కానీ సదర్ కాంట్రాక్టర్ పూర్తిగా నాశిరకం పనులు చేపడుతున్నారు. ఉప్పునుంతల - గట్టు కాడిపల్లి మార్గంలో ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు పూర్తిగా నాసిరకం పనులు చేపడుతున్నట్లు తేటతెల్లమైంది. నిర్మాణ పనుల కోసం కంకర, సిమెంటు, ఇసుక వాడాల్సి ఉండగా దానికి విరుద్ధంగా కంకర, ఇసుక తక్కువ శాతం వాడడం, సిమెంటు వాడకుండా మట్టిని వాడడం ఎంత వరకు సమంజసం అని గట్టుకాడిపల్లి, కంసాన్ పల్లి గ్రామాలకు చెందిన ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు ఇరువైపులా నీళ్లు పోవడానికి చేస్తున్న మార్గంలో పూర్తిగా నాశిరకం పనులు చేపడుతున్నారు. రోడ్డు పనులు చేపడుతున్న సమయంలో సంభందిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపించింది. ఆర్ అండ్ బి శాఖ అధికారులు రోడ్డు పనులు పూర్తిగా అయిపోయేంతవరకు పర్యవేక్షించకుండా, సదరు కాంట్రాక్టర్ తో కుమ్మకై రోడ్డు పనుల్లో నాణ్యత లోపించే విధంగా పనులు చేపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామానికి డబల్ రోడ్డు పరిస్థితి ఇంత అద్వాన స్థితిలో నెలకొంది . సదర్ కాంట్రాక్టర్, సంబంధిత అర్ అండ్ బి శాఖ అధికారుల నిర్లక్ష్యంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక తీసుకొని సదర్ కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామ పంచాయతీ రామకృష్ణాపురం గ్రామంలో శనివారం ఎస్సీ కాలనీలో శతాబ్ది టౌన్షిప్ కాసు శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో లక్ష రూపాయలు వెచ్చించి ఎస్సీ కాలనీలో పైప్‌లైన్, నల్లాల మరమ్మత్తులు చేయించారు. గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీ గట్ల కేశవరెడ్డి, సర్పంచ్ బండగల ఎల్లమ్మ తిరుపతయ్య, వార్డు సభ్యులు అంజమ్మ కృష్ణారెడ్డి, ప్రమీల భాస్కర్ రెడ్డి, శివలింగం, కో ఆప్షన్ నెంబర్ శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని పడకల్ గ్రామంలో శనివారం బురుగల యాదయ్య కిందపడి కాలు విరిగింది. బురుగల నరసింహ బురుగల రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న తలకొండ పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి స్పందించి రూ.3వేలు, జల్లల శ్రీశైలం రూ. 2500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అజీమ్ మోహన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, తిరుపతి, జగ్గారెడ్డి, లక్ష్మీనారాయణ, గణేష్ రామస్వామి, రాములు, చెన్నయ్య, మహేష్, పెద్దయ్య నారయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తలకొండపల్లి

సీఎంకు కృతజ్ఞతలు తెల్పిన గూడూరు శ్రీనివాస్ రెడ్డి

- కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడంపై హర్షం

నవతెలంగాణ-ఆమనగల్



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి డీసీసీ అధికార ప్రతినిధి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత, ఉమ్మడి పాలమూరు జిల్లా ముద్దు బిడ్డ, కేంద్ర మాజీ మంత్రి, కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత సూదిని జైపాల్ రెడ్డి జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 16న హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో గల జైపాల్ రెడ్డి స్మృతి వనం వద్ద జరిగే సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకల్లో కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.



శ్మశాన వాటికలో నీటి వసతికి పైప్ లైన్ పనులు

నవతెలంగాణ-ఆమనగల్

మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఉన్న శ్మశాన వాటికలో నీటి వసతికోసం పైప్ లైన్ పనులను శనివారం సర్పంచ్ తిప్పిరి నర్సింహ రెడ్డితో కలిసి వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ దామంలో నీటి సౌకర్యం కల్పించేందుకు తన ఎంపీటీసీ నిధుల నుంచి మంజూరు చేయించిన రూ.1.75 లక్షలతో ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వైకుంఠ దామంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నీటి సౌకర్యం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయి కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగయ్య, నాయకులు సురేందర్‌రెడ్డి, అంతయ్య, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పెంజర్లలో నేడు గోదాదేవి కళ్యాణం

- ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనితారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం
- కల్యాణోత్సవంలో పాల్గొననున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులు

నవతెలంగాణ-కొత్తూరు



పెంజర్లలో నేడు అనంత పద్మనాభ స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులు పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. ఆదివారం శోభాకత నామ సంవత్సరం మార్గశిర శుక్ల చవితి రోజున కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన ఉప్పల

నవతెలంగాణ-ఆమనగల్



నియోజకవర్గంలోని పంజుగుల గ్రామానికి చెందిన చిన్న జంగయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్, తలకొండపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తనవంతు తక్షణ సహాయంగా వారికి తన ట్రస్ట్ ద్వారా రూ.3 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దారమోని గణేష్, పరశురాములు, ప్రభాకర్, ఆంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల ఊరేగింపు

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఉన్న వివిధ కాలనీల్లో శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అందించిన అయోధ్య అక్షింతలను శనివారం ఊరేగించారు. ఆమనగల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య ఆధ్వర్యంలో స్థానిక అంజనేయస్వామి ఆలయం నుంచి అక్షింతలను తీసుకొని ఆయా వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్ ఆధ్వర్యంలో ఆరో వార్డులో అయోధ్య శ్రీరాముని అక్షింతలను ఊరేగింపు నిర్వహించి ఇంటింటికి పంచి పెట్టారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మేడిశెట్టి శ్రీధర్, జగన్, సత్యరాములు, నరసింహ గుప్తా, సత్యనారాయణ, నాగభూషణం, శ్రీనివాస చారి, రవి, శ్యామ్, పవన్, ప్రణీత్, రాజు, వెంకటేష్, శేఖర్ గౌడ్, కిషోర్, జంగయ్య, సుమతి, కృష్ణవేణి, హేమ, పుష్పమ్మ చంద్రకళ, సంతోష, మంజుల, శ్రీదేవి, పల్లవి, లక్ష్మి, ధనమ్మ రాధికా తదితరులు పాల్గొన్నారు.





యువత క్రీడల్లో రాణించాలి

- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-కేశంపేట

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని దేశానికి ప్రగతిని చాటాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల, మంగలిగూడ, పుట్టోనిగుడ గ్రామాల్లో సంక్రాంతి పండుగ సంబురాల సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం లభిస్తుందని అన్నారు. క్రీడలతో క్రమశిక్షణ పట్టుదల పెరుగుతుందని తెలిపారు. ప్రణాళిక ప్రకారం క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో బంగారు అవకాశాలు లభిస్తాయని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో ముందుండాలన్నారు. గ్రామీణ స్థాయిలో నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తించి వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. క్రీడాకారులు ఆత్మస్థైర్యంతో పాల్గొని, గెలుపోటములతో నిమిత్తం లేకుండా ప్రతిభను చాటాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ విరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, యూత్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, నాయకులు రూప్లానాయక్, సురేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకటేష్, నరేష్, మధు, పవన్ కుమార్‌రెడ్డి, పాండు, శ్రీశైలం, భాస్కర్ నాయక్, రమేష్ గౌడ్, జగదీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

నవతెలంగాణ-కేశంపేట



అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన కేశంపేట మండలం పోమాల్‌పల్లి గ్రామ శివారులో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్ఐ బీఎస్ఎస్ వరప్రసాద్ కథనం ప్రకారం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మిద్దె యాదగిరి(38) వనపర్తిలో కర్ణాకర్ రెడ్డి వద్ద బోర్ వెల్స్ పై పనిచేసేవాడు. యాదగిరి యధావిధిగా పని నిమిత్తం ఈ నెల 4న కొండారెడ్డిపల్లి నుండి వనపర్తిలోని కరుణాకర్ రెడ్డి వద్దకు వెళ్లిపోయాడు. పని కోసం వెళ్లిన యాదగిరి శనివారం పోమాలపల్లి గ్రామ శివారులోని పెద్ద చెరువు అలుగు వద్ద శవమై కనిపించాడు. ఈ నెల 8న యాదగిరి ఇంటికి తిరిగి వచ్చాడని కరుణాకర్ రెడ్డి మృతుని భార్య స్వాతితో చెప్పాడు. ఎంత ఎదురు చూసినా యాదగిరి ఇంటికి రాలేదు. ఆరు రోజుల తరువాత ఆలస్యంగా శవమై కనిపించాడు. మా కుమారుని మృతి అనుమానస్పదంగా ఉందని, పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని మృతుడి తల్లి అమృత ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుని మృతికి కారణాలను రాబట్టి దోషులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని అమృత ఫిర్యాదులో పేర్కొన్నట్టు ఎస్ఐ తెలిపారు.

వైభవంగా గోదాదేవి రంగనాయకుల తిరు కళ్యాణం

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ భూనీలా సహిత లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శనివారం గోదాదేవి రంగనాయకుల తిరు కళ్యాణోత్సవం వేద పండితుల చేత అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారికి పుస్తె మెట్టెలు గూడూరు శారదా భాస్కర్‌రెడ్డి, కాసోజు మాధవి రమేష్ దంపతులు అందజేశారు. పట్టు వస్త్రాలను బాచిరెడ్డి మంజులా నరేందర్ రెడ్డి, ప్రసాద వితరణ కాంటేకార్ రాజేశ్వరీ రాఘవేందర్ దంపతులు అందజేశారు. తిరునగరి భాను ప్రసాదాచార్యులు, పేరంబుదూరు లక్ష్మణా చార్యులచే ద్రావిడోక్తంగా స్వామివారి కళ్యాణం జరపబడింది. ఆలయ అనువంశక అర్చకులు రఘు రామ్, వేణు గోపాల్, శ్రీధర్, శ్రీమన్నారాయణ, నరసింహమూర్తి, వెంకటేష్, సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అభివృద్ధి చైర్మెన్ ఆంజనేయులు, వెంకటరెడ్డి, సత్యం, మల్లేష్ గౌడ్, యాదయ్య గౌడ్, వెంకటేష్, అంజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



యువతీ, యువకులు క్రీడల్లో రాణించాలి

- సామాజిక సేవకులు పాపిశెట్టి రాము
- ఆమనగల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ ప్రారంభం

నవతెలంగాణ-ఆమనగల్





యువతీ యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రముఖ సంఘ సేవకులు, సాయిరాం మెడికల్ నిర్వాహకులు పాపిశెట్టి రాము పిలుపునిచ్చారు. ఆమనగల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. స్థానిక అయ్యప్ప కొండ సమీపంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను పాపిశెట్టి రాము జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సందర్భాలలో నిర్వహించే ఆటల పోటీలతో యువతీ యువకుల్లో స్నేహాభావం పెంపొందుతుందని అన్నారు. ఆటల పోటీలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించిన వారే అసలైన క్రీడాకారులని ఆయన పేర్కొన్నారు. అనంతరం టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు టిల్లు యాదవ్, శివ సూర్య, కొమ్ము ప్రసాద్, సైదులు, గణేష్, నరేష్, అశోక్, గోపి, నాయకులు కృష్ణ నాయక్, ఒగ్గు మహేష్, దేవేందర్, భాస్కర్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక ధారుఢ్యాన్ని పెంపొందిస్తాయి

- పెంజర్ల లో పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి

నవతెలంగాణ-కొత్తూరు



క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పెంజర్ల గ్రామంలో పీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఉప సర్పంచ్ పాముల రమేష్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్, నందిగామ సుధాకర్, శంకర్, వనం జంగయ్య, యుగేందర్ రెడ్డి, ప్రవీణ్ సూర్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనం బాలరాజ్, శంకరయ్య గ్రామస్తులు మామిడి కృష్ణారెడ్డి, కుమ్మరి పోచయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




గుట్టలపై క్వారీ హక్కులు వడ్డెర వృత్తిదారులకే ఇవ్వాలి

- వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

గుట్టలపై క్వారీ హక్కులు వడ్డెర వృత్తిదారులకే ఇవ్వాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఇంద్రారెడ్డి నగర్ వడ్డెర వృత్తిదారుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నేటికీ 76 సంవత్సరాలయిన వడ్డెరుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీలు, గుట్టలపై పూర్తిగా ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి పోయి వడ్డెర వృత్తి దారుల జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. వడ్డెర వత్తిదారులకే క్వారీలు, గుట్టలపై ప్రభుత్వం హక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి వడ్డెర వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలని కోరారు. వడ్డెర ఫెడరేషన్‌కు చైర్మన్ నియమించి, నిధులు విడుదల చేయాలని కోరారు. వడ్డెర సొసైటీలకు రుణాలు అందజేయాలని కోరారు. కాంట్రాక్టు పనులలో 30శాతం పనులు ఇచ్చి రూ5 కోట్ల వరకు ఏలాంటి ఈఎండీ లేకుండా పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులకు పని చేస్తున్న సమయంలో అనేక మంది వత్తిదారులు కాలు, చేతులు విరిగి వికలాంగులుగా మారుతున్నారన్నారు. కొంతమంది ప్రాణాలు పోగొట్టుకొని వడ్డెర వృత్తిదారుల బతుకులు రోడ్డుపై పడ్డాయన్నారు. చనిపోయిన వడ్డెర వృత్తిదారులకు రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర వత్తిదారులకు భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెర వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన ఇబ్రహీంపట్నం టౌను కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వరికుప్పల ఎల్లాస్వామి, ప్రధాన కార్యదర్శిగా దండుగుల రాజు, సహాయకార్యదర్శులుగా దండుగుల బాల్ రాజ్, వల్లేపు మన్యం, ఉపాధ్యక్షులుగా వరికుప్పల రవి, దండుగుల మల్లేష్, సోషల్ మీడియా కన్వనర్ దండుగుల రమేష్, సలహాదారులుగా ఓర్సు రాజు, కోశాధికారిగా దండుగుల పెద్దలు, కమిటి సభ్యులుగా దండుగుల చిన్నబాలయ్య, దండుగుల రాజు, వరికుప్పల రాజు, వరిప్పకుల బాల్ రాజ్, ఇరుగదిండ్ల వెంకటయ్య, వల్లేపు దేవయ్య, గోగుల. మన్యం, జెరుపట్టి రాజు, ఇరుగదిండ్ల మసయ్య, వరికుప్పల మల్లేష్, వరికుప్పల యాదయ్యలతో పాటు 50 మందితో కమిటి వేశారు.

ఉన్నత విలువలతో కూడిన విద్యా అవసరం







- ఇబ్రహీంపట్నం ఏసీపీ కేఎస్ రావు
- హెచ్ఆర్డీ పాఠశాల 10వవార్షికోత్సవం
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక విన్యాసాలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ఉన్నత విలువలతో కూడిన విద్యను అంచాలని, ఆ దిశగా విద్యాసంస్థలు కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేఎస్ రావు పిలుపునిచ్చారు. పిల్లల్లో స్వామి వివేకానంద స్ఫూర్తిని నింపాలని సూచించారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడా, కళారంగాల్లోనూ విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని హెచ్ఆర్డీ ఎక్సలెంట్ పాఠశాల 10వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కళా విన్యాసాలు ఆకట్టుకున్నాయి, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు మొదలు పదవ తరగతి విద్యార్థుల వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సినిమా పాటలకు డ్యాన్సులే కాకుండా వెస్ట్రర్న్ కల్చర్‌కు సంబంధించిన పాటలకు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకుట్టుకున్నాయి. దాంతో విద్యార్థుల విన్యాసాలు, వారి తల్లిదండ్రుల కేరింతలు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సాగిన కళారూపాలు ఔరా అనిపించాయి. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం ఉన్నత విద్య వైపు పరుగులు పెడుతుందన్నారు. ప్రాథమిక దశ నుంచే పిల్లలకు ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉందన్నారు. విద్య రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నూతన పద్ధతులను విద్యార్థులకు అవగాహత చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా హెచ్ఆర్డీ పాఠశాల యాజమాన్యం తీసుకుంటుందన్న ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

పాఠశాల డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ తమ విద్యా సంస్థ నెలకొల్పి రాష్ట్ర వ్యాప్తంగా అనేక బ్రాంచీలను కొనసాగిస్తున్నామని చెప్పారు. తాము తీసుకుంటున్న కార్యక్రమాలకు విద్యార్థులే కాకుండా వారి తల్లిదండ్రుల నుంచి ప్రోత్సాహం లభిస్తోందన్నారు. ఫలితంగా తాము రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. తమ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థులను కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడా, సాంస్కృతిక రంగాల్లో కూడా ప్రోత్సహిస్తున్నామని వివరించారు. తద్వారా పిల్లలు కూడా ఉత్సాహంగా భాగస్వాములవుతున్నారని చెప్పారు. విద్యార్థులకు నూతన టెక్నాలజీని పరిచయం చేస్తున్నామన్నారు. తమ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిపై యాజమాన్య ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తుందని చెప్పారు. జాతీయ స్థాయి విద్య అందిస్తూ ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. అందుకు తల్లిదండ్రుల సహకారం ఎనలేదని గుర్తు చేశారు. నేడు ఐదు సంవత్సరాల విద్యార్థి మొదలుకొని 15 సంవత్సరాల విద్యార్థి వరకు సాంస్కృతిక కళారూపాల్లో భాగస్వాములను చేస్తున్నామన్నారు. హెచ్ఆర్డీ పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా బోధన పాఠశాల నిర్వహణపై ప్రిన్సిపల్ మాధురి నివేదించారు. కార్యక్రమంలో చైర్మన్ మనోహర్ రెడ్డి, కోశాధికారి గౌతం రావు, సీఐ గోవిందరెడ్డి, కరస్పాండెంట్ కెకెవి శర్మ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

